హెచ్చరిక! హెచ్చరిక!!

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిబోట్లయందును మా ఏజంట్లగల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేటీపైనను, బుడ్డిపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు" చూచిన, యుండుట చూచిన ఎంచిమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిబోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్క్స్.

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 118, సైనియప్పనాయకన్ వీధి, పి.టి

గర్భాశయ బలప్రవర్ధ ఔషధము

సుందరిసతి (రిజిస్టర్డు)

స్త్రీల సమస్త వ్యాధుల కిది దివ్యౌషధము. ఋతుదోషములు, ఋతుసమయమున బాధ, నడుమునొప్పి, పాత్రికడుపునొప్పి, కణతలనొప్పి, ఋతుస్రావమున అనారోగ్యకరమగు రంగు, పైల ఎక్కువగా యగుట మున్నగునవన్నియు సుందరిసతి సేవించిన నిర్మూలమగును. సీసా ఖరీదు రు. 1-4-0. 8 సీసాల ఖరీదు రు. 3-6-0. కమిస్టు లందరివద్ద దొరకును

మదరాసులో దాదా అండ్ కంపెనీ,
అప్పా అండ్ కంపెనీలలో దొరుకును.
DAVE CHEMICAL WORKS, Kalbadevi, BOMBAY 2

పాన్ ద్యున్

ఇన్ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

(1938 సం॥ ఇండియాలో ఇన్‌కార్పొరేటు చేయబడినది)

ప్రధాన కార్యాలయము—మధుర

బొంబాయి బ్రాంచి: లాయడ్సు బ్యాంకు బిల్డింగు, పోరబాబి రోడ్డు, బొంబాయి.

అహమదాబాదు బ్రాంచి: నెం. 1761, గాంధిరోడ్డు, అహమదాబాదు.

వివిధరకముల అగ్ని భీమా.

చందాసేసి, చెల్లించిన మూలధనము ...	రు. 15,00,000
ఇన్ష్యూరెన్సు ఫన్డ్సు, రిజర్వు ...	రు. 23,94,606
	రు. 38,94,606

చీఫ్ ఏజంట్లు:

మెసర్సు ఎ. & యఫ్. హార్వి,

మధుర, తూత్తుకుడి, అంబాసముద్రము మున్నగునవి.

మెసర్సు కె. యం. యస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్సు,

మధుర, దిండివనం, మదరాసు, నగరి, బెజవాడ, కాకినాడ & విజయనగరము.

వివరములకు పై ఆఫీసులలో దేనికైనను వ్రాయవచ్చును.



చక్రము

మానవజాతులకు విశ్వాసకరమైన సేవకులలో నొకటి.

MICHELIN TYRES

వాటిని సక్రమంగా ఉపయోగించు కొనుటవల్ల,
యుద్ధకృషికి తోడ్పడినవా రయ్యెదరు

MICHELIN TYRE (INDIA) LTD.

Distributors for South India :—
Messrs : PARRY & Co, Ltd. MADRAS.

No. 26

ఆంధ్రుల సాంప్రదాయిక వైద్యవిజ్ఞానం

ఆంధ్రుడైన ఆచార్య దండిమహాకవి దశకుమార చరిత్రలోని వైద్యప్రస్తావన

శ్రీ దండా వెంకటసుబ్బారెడ్డి

ఒక వ్యక్తిని వర్ణించుచు "సనోవ్యాధిచే కృశించుచుండె" నని చెప్పబడినది. కామపాలుడనుభర్తను విడనాడి వచ్చినవంధులకు అతనిభార్య కలలో ఒక రక్షోరూపుడు కనపడి శాపము యిచ్చెనట. అందువలన ఆమె మతిభ్రమణము పొందెను. కళింగరాజు తనయను కనకలేఖను యక్షు డొకడు పట్టియుండెను. మాంత్రికసంఘమును రావించి ఆయక్షుని ఉచ్చాటన చేయించుటకై రాజు ప్రయత్నించెను. ఎందరు మంత్రించినను సిద్ధిలేకుండెను, ఈరహస్యమును విని మంత్రసుప్తుడు అనువను వేషమును ధరించి బయలుదేరెను. మంత్రగానివేషవర్ణన యిట్లున్నది. "రుద్రభూమిలోని యామిదిచెట్టు బోడితొట్టిలోనుండి ఆజడలమొత్తమును తివిచి దానినిదాల్చి జడదారియై ఒడలెల్ల కనబడనీయక బొంతతోను, చిరచీవరములతోను కప్పుకొని కొందరు శిష్యులను గూర్చుకొంటిని" ఆంధ్రనగరమునకు బోయి, రుద్రభూమిలో ఉనికిపట్టు చేసుకొనియుండెను. మూడవ వచ్చినజనుల నెల్ల మోసగించుచుండెను. ప్రజలు యిట్లు పొగడసాగిరి. "ఈయతి! సర్వవేదములు, సర్వశాస్త్రములు జిహ్వాగ్రమం దున్నవి. ఆయనయడుగుదమ్ము లదుమ్ము నెఱుసులు ఒకకొన్ని సెత్తిం జల్లుకొనిన, పలువురకు పలువిధములయిన రోగములు వెజ్జులకు నజ్జుపడనివి పటాపంచలయినవి. ఆయనపాదములం గడిగిననీళ్లను శిరంబునం జల్లుటచేత పాపము తీఱినజనులకు ఎల్లమాంత్రికుల జతనములకును ప్రతిఘటించిన చండతారాగ్రహములు ఒకనిముసమునం బలాయమానము లగును" ఈఖ్యాతి ఆంధ్రరాజును ఆకర్షించెను. కనకలేఖను పట్టిన యక్షుని పాఱద్రోలుమని యతిని వేడుకొనెను.

ఉన్మాదునివలె నటించుట

రాజమార్గమున తానును సృగాలిక యను ముసలిదియు రాజభటులకు చిక్కకుండుటకై అపహారవర్మ పిచ్చివానివలె నటించెను. అతడు రాజభటులమీదికి జొరుచుం బోయి వీపునిండ పెద మోచేతులు పెట్టుకొని పెడమొగముగా నిలిచి నేను దొంగనేని అయ్యలారా, మీరు నన్ను కట్టుడు, మీ యధికారమిది, ఈముసలిదాని జేబోకాను; అని వచించెను. అంతమాత్రాననే వాని యభిప్రాయమును కనిపెట్టినదై ఆముసలి వారిం దఱిసి, దండమిడి "మంగళముఖులారా, వీడు నాకొడుకు, వాయుగ్రస్తుడు. చిరకాలము వైద్యము చేయించితిని. నిన్నపగలు కుదిరినట్లు చక్కగా అయినాడు. అంత నేను నమ్మి, ఈదివమున బంధనమునుండి విలువరించి జలకమార్చి మైపూత యలది దోవతులు జోడు తాల్పించి, పరమాన్నము భుజింపించి, శయనాసనములయందు ఇచ్చవచ్చినట్లుండం జేసితిని. అంతట నర్ధరాత్రంబున వెండియు వాయువశుడై 'కాంతకుని చంపి రాజుకూతుతో క్రీడించెదను.' అని అతివేగంబున రాజవీథికి పఱతెంచినాడు. కొడుకు ఇట్లు అగుటంజూచి ఈవేళలో నేను వెంటబఱతెంచుచున్నాను. కావున, నాయందు కరుణింపుడు, వీనిని నాకు అప్పగింపుడు" ఇట్లు మొఱపెట్టి అది యేడ్చుచుండగా, అపహారవర్మ ఓసీముసలీ, ఇంతకుముందెవ్వడేని వాయుదేవునికట్టియున్నాడా? ఈకొకులాపాపము! జాలెడేగను నన్నుపట్టువారు?' అని పాటులెంచెను. అంతట భటులు "నీకే వెఱ్ఱియెత్తినది, ఏల యన, నీవు వెఱ్ఱిని వెఱ్ఱికాడని వదలితివి; ఇపు డెవరు వానినికట్టుదు." అని నిందించి చీవాట్లు పెట్టగా, అది యేడ్చుచు వెంట బరుగెత్తెను. అట్లు, యిద్దరును భటులనుండి తప్పించుకొనిరి.

ఆయుర్వేదసిద్ధాంతగుళికలు

(i) పోరాటమున ఆయువుపట్టులందు గాయపడె. (ii) జీవరా, వేట యెట్లు మేలునేయునో అట్లు మతియొకటి సేయదు. ఇందు సాము మెలుగెక్కుటచేత ఆపదలందు మేలు సేయునదియు, దూరము నడపనోపునదియునైన పిక్కబలిమి, శ్లేష్మము తఱుగుటచేత ఆరోగ్యమునకు ముఖ్యకారణమయిన జఠరాగ్నిదీపనము, క్రొవ్వు గరగించుటచేత అవయవములకు స్థిరత్వము, కఠినత్వము, కడుం జురుకన లోనసుగుణములు, చలిని ఎండను గాలిని వానను ఆకటిని దప్పిని ఓర్చుశక్తి, త్రాగుటయందును నానావిధభోగములను పోగొట్టరలంతులయిన యీసవములను సేవించుటచేత, ఆసింపదగిన ప్రాయమును నిలుపుకొనుట."

రాజసమారుడే ఈ మదనజ్వరమును కుదుర్చుటకు వెజ్జు. ఆకొలపురాకుమారులు మణిమంత్రౌషధము లెరిగినవారు.

వైద్యుల అధర్మప్రవర్తన:

ఉపాయములచేత వీరుల రూపుమాపు పద్ధతులపట్టియందు, "వైద్యమిషచేత రోగముం జెంచుట, విషమిడుటయు" పేర్కొనబడినవి.

సామాన్యకుటంబీకుల ఆహారము

1. తలకియిసుకపై నిడిన క్రొత్తమూకుటిలోని గంజిని ఉప్పువేసి తాలింపుపెట్టి, అగరుధూపాదివాసనం గావించి, అగంజిని మొదట త్రాగుట. ఇందువలన బడలికతీఱును.

2. చెతిరోకలిపోటులచేత దంచినబియ్యమును, పలుమారు నీళ్లతో కడిగి, అయిదింతల నీళ్లు ఎసరు కొగనిచ్చి, అందు పోసి, గింజలు మెత్తబడి మొగ్గదశ దాటుచుండగా, నిప్పుకు తగ్గించి, పనటికి మాతమాసి గంజివార్చి, గరిటెతో కలియబెట్టి, కొంచెము కొంచెముగా క్రిందుమీదుచేసి మెదుకులు సమానముగా ఉడికినతర్వాత ఆ పనంటిని తలక్రిందుగా నుంచుట. ఈశాల్యోదనమును రెండు గరిటెలు వడ్డించుట.

3. నేయి, కూర, పెరుగు, నూనె, ఊసరికపండు తెప్పించి, నేయి, పప్పు శాకాదికమును వడ్డించుట.

4. మారువడ్డించి, త్వక్పత్త్రైలాచూర్ణముతోడి పెరుగుతోను, సురభితీతలక్రకాంజికములతోను, భుజింపచేయుట.

5. క్రొత్తబుంగలోనివి, పువ్వులవాసనతో నిండినవి, తేటమంచినీరు.

బుద్ధిమంతుని వర్ధంతి

'లీలాశుకం'

సాయింత్రం కాఫీహోటల్లోపని తెమలగానే సరాసరి పురమందిరానికి చక్కారండి. బుద్ధిమంతునివర్ధంతి జరుగుతుంది. ఆంధ్రపురుషులల్లో ఒకరిగా ఎన్నుకున్న శ్రీ హుటాహుటిరావు అధ్యక్షోపన్యాసం జేయడానికి దయతో అంగీకరించారు. శ్రీమంతేశ్వరశర్మ, శ్రీమాన్ అనంగరంగాచారి ప్రభృతి ప్రముఖ పరంపర ఉపన్యాసం ఇస్తుంది. సోదరీమణులు, అవసరం అయితే మువ్వగోపాలపదాలు పాడవచ్చు. రండి. ఏం.

విధేయులు.
హేమా హేమీలు.

ఈ టనుటమా కొయితం చేతులో పడగానే నాకు హర్షాశ్చర్యం కలిగింది. ప్రతివాడికీ చస్తేవర్ధంతీ, బతికితే పన్నాలయినా అని మళ్లీలేపు నేనుచచ్చినా ఓవర్ధంతిఅంటూవుంటుందికదా అని సంతోషించాను. నాబోటి నొప్పవాళ్లకు యోగ్యతగలవాళ్లకు పరేసరి హోతింతాయి కాకపోతే పోయిరి బుద్ధిమంతాయి గూడాకాక, హనుమంతాయి వీడి గ్గూడావర్ధంతా? అని నేను చాలా ఇదయ్యాపం లేదు నమ్మండి. ఏమనుకన్నా, కోతిదవడలూ, పెద్దపులి గబ్బూ, సింహంజాలూ వీ డూ. ప్లష్టం గా, ఎద్దు మెద్దు స్వరూపాయి—వీడిగ్గూడా వర్ధంతైతే—హాలో లక్ష్మణా, అందుకే దేశంయిలా మరీ పూజ్యమైపోతోంది కానీ, అవకాశం తీసుకునైనా నాలుగుబానులు బాదేద్దా మని నేనూ హాజరయ్యాను.

వెధవకిల్లీ కొట్లవాళ్లు వేళాపాళా లేకుండా ఎక్కడ అటకాయించిపోతారో అని ముందు జాగర్తగల వజ్జిగనుక-కాస్తభూ ప్రదక్షిణం చేయాలి సాచ్చినా వెనదీయక-పురమందిరానికి నడిచాను. మెల్లోనూలుదండా-(కాంగ్రెసు ధర్మావసథల్లో పూలదండల ఖర్చు తప్పించుకున్నాం) వీ కూ హుటాహుటీరావు ఏమిటో పేల్చేస్తున్నాడు. ముందువరస కుర్చీల్లో జనంపోయిన కుర్చీలూ, సభలో మిగిలి నిమ్మకు నీరెత్తినట్లు స్తంభించిపోయారంటే నమ్మండి. హుటాహుటీరావు ధణుతెగరగొడుతున్నాడు.

కాస్త్రేడ్స్!

మరొక్క చిన్నముక్క ఇక్కడ చక్కగా నొక్కి వక్కాణింపవలసియున్నయది. మన బుద్ధిమంతుడుగారి గొప్పతనం ఏమిటంటే— హుటాహుటీ రావు కళ్ళజోడు తీశాడు. తుడిచాడు. గొంతు సవరించాడు. అందుకుగాను ముందు కాస్త సకిలించాడు. అఘోరిస్తూ మళ్లీ అందుకున్నాడు. కాస్త్రేడ్స్! బుద్ధిమంతుడుగారి గొప్పతనం ఏమిటంటే—వీరు స్థితప్రజ్ఞులు. భి. గీతలో, 'స్థితప్రజ్ఞస్యకాభాషా' అన్నాడు గనక-వీరికి కాభాష వచ్చా? అని మీరు శంకాయించకండి. ఎన్ని యిబ్బందులు. శనిదేవతా యిలా సారకాయలు కోయటానికి ఉపక్రమించారు.

బుద్ధిమంతుడుగారి తత్త్వాన్ని మూడుముక్కల్లో చెప్పవచ్చు. బయటభ, ర్మరాజు. తేఇం ఉన్నాడోయమధర్మరాజు. చాలాజాతకాలాయింతే. బ్రహ్మదేవుడు జీవుణ్ణి ప్రశ్నిస్తాట్ట నీవు యింట్లో వెంకయ్య వవుతావా? బైట వెంకయ్య వవుతావా? అని. బైట వెంకయ్య అయితే యింట్లో కుంకయ్య యింట్లో వెంకయ్య అయితే బయట కుంకయ్య. ఆశాశ్వతపరులు రెండూకావాలంటారు. సరే, అల్పాయుర్దాయం అంటాట్ట భగవంతుడు. ఇది బ్రహ్మవైవర్తంలోనోఅగ్నిలోనో వుండాలి. బుద్ధిమంతుడుగారే మీలోకాన్ని తూటుపొడవలేదు. వారూ—

1 యింటివాళ్లతో పోట్లాడారు.
2 వీలయినచోట్ల డబ్బు ఎగేశారు.
3 పనిచేసేవాళ్లను శానా సుంది నిమార్చారు.
4 చాకలితో పోట్లాడారు.
5 చేబదులుచేసి కీమలాడారు.
6 ఊరపిచ్చుకలలేహ్యం తెప్పించారు
7 ప్రయాణాల్లోడబ్బుపారేసుకున్నారు.

ఓరి నీ ఆచారిమండా! అన్నీ నిజాలే చెబుతున్నాడు. నేనెల్లా కాదనేది? అని నేను కొంచెం దుగ్ధగూడా పడ్డాను. ఆయన ఆగలేదు.

8 అందితే జుట్టు. కాకుంటే - కాళ్లు అనేతత్త్వం బుద్ధిమంతుడిది.

ఎన్నయినా ఒక్క సుగుణం మాత్రం నొప్పకోవాలి. ఒక్కరహస్యం వారు భేదించారు. వారి చిట్టచివరి సంభాషితం ఇదీ—"మనం 16 వ శతాబ్దానాటి తెలుగువాళ్లం. కానీ, 20 వ శతాబ్దం పాశ్చాత్యులలాగ ఉండా లనుకుంటాం. అదా పట్టుబడలేదు ఇదా ఊడి చక్కాపోయింది. అంచేత మనం వలిగి, ఉక్కిరి బిక్కిరౌతున్నాం" అన్నారు. ఈ యిది కొదవలేకపోయినాను. నొకటి. వారు మనసా అనుభవించి అన్నారు. మనం చూస్తూచూస్తూ అనలేము. ఆచాసగారి ఉపన్యాసం పూర్తయింది. నాకు ర్లయనమీద గౌరవం కలిగింది. ప్రతిఘటింపఆబోయి - పాదాక్రాంతుడయ్యేట్లయింది. చప్పుడుగా ఊరుకున్నాను. హోమా B A., హోమా F. A, (దంపతులు) యిద్దరూ కోటఫ్ థాంక్స్ చెప్పారు. సోదరీమణులు సభకే రాలేదు. యింకేం, మువ్వగోపాలపదాలు?

అఖిలభారత వస్తుప్రదర్శనము

రాజమహేంద్రవరములో

గోదావరిపుష్కరము రోజులలో 10-6-44 మొ॥ 30-6-44 వరకు

పక్కా స్టాలు 9 అ × 9 అ ఎలక్ట్రిక్కులైట్లతో సహా అద్దె రు. 60/- లు.
పాకలలో పెద్ద 12 అ × 12 అ. దీనికి రు. 40/- లు.

స్టాల్సు బుకింగుకు ఆఖరు తేది 20-4-44.

వివరములకు కార్యదర్శికి వ్రాయుడు.

9-4-44 రాజా డైమండ్ ఇండస్ట్రీవారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

Prompt attention to V. P. P. orders.

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

ప్రస్తుతకాలపు నవీనసగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్‌మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,

పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎన్. రామచంద్రన్‌పిళ్ళ.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు:—మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

నవ్ ఆఫీసు:-విక్టోరియా రోడ్, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్)

మదనకామేశ్వరలేహ్యం

A WONDER MADAN KAMESWAR LEHYAM P.C.A. & CO. PERIDEPI

మేహము, నిత్యాంక, నిస్సత్తువ, పుష్కలనష్టము, అతిమూత్రము హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు బాటును 20 తులముల డబ్బీ రు. 1/12. వి. పి. రు. 0-9-9. క్యాటలాగు ఉచితము.

పి. శి. ఏ. అండ్ కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)
మదరాసు బ్రాంచి,—7, సీనుమొదలివీధి, జార్జిటౌన్.
పెళ్ళెట్టు టాకీస్ ఎదురుగ.

కాంతరిడైన్

తలనూనె

శ్రేష్ఠమయిన తలనూనె

చుండ్రు, వెంట్రుకలు సన్నబడుట, అకాలములో నెరయుట మొదలగు వెంట్రుకల యొక్కయు తలచర్మముయొక్కయు వ్యాధులను పోగొట్టుటలో అమోఘమైనది.

BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
మద్రాసు ఏజంట్లు:
ఎన్. దేశాయ్ గాండర్ & కో,
41, బందరు వీధి.

బహిష్టు నిలిచి పోయిన డా॥ ఖాన్ గారి "త్రి నాట్" మాత్రలతో తప్పక బహిష్టు సక్రమముగా అగును. నిరపాయకరమైనది. సీసా ఖరీదు రు 5-8-0 వైద్యసలహాకు వ్రాయుడు

B. C. SERVICE 42 (A. P.) Church gate Street, Fort, Bombay (T, No, 21343)

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిగుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.